14న జాతీయ మెగా లోక్ అదాలత్

మహబూబ్‌నగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కేసులు రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు ఈనెల 14న రెండో శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయాధికారి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ బి.పాపిరెడ్డి తెలిపారు. సోమవారం న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 10 వేల కేసులు పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్‌కు కలిపి ఆరు బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. న్యాయ సంస్థ కార్యదర్శి ఇందిర పాల్గొన్నారు.

వైకల్యాన్ని జయించారు

- విజయ కేతనం ఎగురవేశారు
- ఉన్నత ఉద్యోగాలు సాధించారు
- స్వయం ఉపాధితో ముందుకు సాగుతున్నారు
- నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



హిందీ అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించిన మహబూబ్‌నగర్‌కు చెందిన దివ్యాంగురాలు సంధ్య

శారీరక వైకల్యం విజయ సాధనకు ఆటంకం కాదని వారు నిరూపించారు. అందరితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకోగలమని చాటి చెప్పారు. కొందరు పట్టుదలతో చదువుకొని ఉన్నతోద్యోగాలు సాధించగా, మరి కొందరు స్వయం ఉపాధిని ఎంచుకొని ఉన్నత స్థానాలను అధిరోహించారు. అలాంటి వారిలో కొందరిని 'ఆంధ్రజ్యోతి' పలుకరించింది. వారి జీవిత ప్రస్థానాన్ని తెలుసుకున్నది. నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

7

- న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి

ఎదురుచూపులు

మైనారిటీలకు ఏడాదిగా అందని స్వయం ఉపాధి రుణాలు



మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయం

- గత ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ జిల్లాకు 402 యూనిట్లు మంజూరు
- 206 మంది లబ్ధిదారులకు అందజేత
- తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో 196 మందికి నిలుపుదల
- మైనారిటీ సంక్షేమ శాఖ వద్దే సొమ్ము

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మైనారిటీలు కోసం ఏడాదిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి మహబూబ్‌నగర్ జిల్లా మినహా మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఖాతాల్లో

(మిగతా 7లో..)

ఏడాది నుంచి తిరుగుతున్నా..

మైనారిటీ రుణం రూ.లక్ష కోసం దరఖాస్తు చేసుకున్నా. వీరన్నపేటలో నాకు చిన్న దుకాణం ఉంది. రుణం వస్తే సామగ్రి తెచ్చి పెద్ద దుకాణం చేద్దామని ఎదురు చూస్తున్నా. ఏడాది అయ్యింది. ఇంకా రుణం రాలేదు. అధికారులను అడిగితే రేపు మాపు అంటున్నారు.

- ఖలీల్, మర్లు

జనరల్ స్టోర్ కోసం దరఖాస్తు చేసుకున్నా..

జనరల్ స్టోర్‌లో సామగ్రి తెచ్చి పెడతామని రూ.లక్ష రుణం కోసం దరఖాస్తు చేసుకున్నా. నాతో పాటు దరఖాస్తు చేసుకున్న చాలా మందికి రుణం వచ్చింది. నాకు మాత్రం రాలేదు.

- అజ్మతుల్లా, శివశక్తినగర్

నిండుకున్న గోదాంలు

- సీఎంఆర్ బియ్యం లేక మూత
- తెరచుకోని రేషన్ దుకాణాలు
- ఐదు నెలలుగా ఆలస్యమవుతున్న సరఫరా
- నేటికీ అందని ఈనెల కోటా



బియ్యం సరఫరా చేయకపోవడంతో మూసి ఉంచిన అయిజ సివిల్ సప్లయ్ స్టాక్ గోదాం

రేషన్ బియ్యం నిల్వలు లేకపోవటంతో సివిల్ సప్లయ్ గోదాములు మూతపడ్డాయి. పౌర సరఫరాల శాఖ ద్వారా రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్‌గా ప్రతీ నెల సేకరించి తమ సంస్థ గోదాములలో నిల్వ చేసేవారు. స్టాక్ పాయింట్ల నుంచి ప్రతీ నెల 20వ తేదీ తరువాత వివిధ ప్రాంతాలలోని రేషన్ దుకాణాలకు సరఫరా చేసేవారు. నవంబరు 20వ తేదీ దాటి డిసెంబరు రెండో తేదీ వచ్చినా రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేయలేదు. ఐదు నెలలుగా బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగుతోంది.



బియ్యం సరఫరా లేకపోవటంతో నిలిచిన లారీలు

అయిజ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం నిల్వలు లేకపోవటంతో గోదాములు ఖాళీగా ఉన్నాయి. పౌరసరఫరా సంస్థ పంపిణీ వ్యవస్థ స్తంభించిపోయి గోదాములు మూసుకోవాల్సివచ్చింది. ప్రతీ నెల 20వ తేదీ నుంచి స్టాక్ పాయింట్ల నుంచి వివిధ ప్రాంతాలలోని రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసేవారు. నవంబరు దాటి డిసెంబరు రెండో తేదీ వచ్చినా రేషన్ బియ్యం సరఫరా జరగలేదు. ఐదు నెలలుగా బియ్యం చేరవేతలో ఆలస్యం జరుగుతోంది. పేదలకు ప్రతీ నెల చౌకధర దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేసేవారు. ఈ సారి నిల్వలు లేకపోవటంతో పౌర సరఫరా సంస్థ గోదాములు వెలవెలబోతున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో గద్వాల, మానవపాడు, అయిజలో మొత్తం మూడు సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్లు ఉన్నాయి. జిల్లా మొత్తంగా 335 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో 1,60,101 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతీ నెల 2, 990 మెట్రిక్ టన్నుల 432 కిలోల బియ్యం అవసరం ఉంటుంది. పౌర సరఫరాల శాఖ ద్వారా రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్‌గా ప్రతీ నెల సేకరించి తమ సంస్థ గోదాములలో నిల్వ చేస్తారు. ఇలా చేసిన బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా చౌకధర దుకాణాలకు సరఫరా చేస్తారు. ఐదు నెలలుగా వివిధ జిల్లాలు జగిత్యాల, కరీంనగర్, కామారెడ్డి, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల నుంచి బియ్యం తీసుకువస్తున్నారు. అవసరమైన బియ్యం కోసం ఇండెంట్

(మిగతా 6లో..)

మైనారిటీల సంక్షేమమే ధ్యేయం

- నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి ఎంఏ రషీద్



ఎంఏ రషీద్



నారాయణపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్యారంగం తోపాటు స్వయం ఉపాధిలో రాణించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఆ వివరాలు..

జిల్లాలో ఎన్ని గురుకులాలు ఉన్నాయి? ఎంత మంది చదువుకుంటున్నారు?

జిల్లాలో మూడు గురుకుల స్కూల్స్ ఉన్నాయి. నారాయణపేట వల్లంపల్లి రోడ్‌లో బాలుర స్కూల్ ఉంది. 480 సీట్లకు గాను 423 మంది ఐదు నుంచి పది వరకు చదువుతున్నారు. పేట యదగిరి రోడ్‌లో బాలుర కళాశాల ఉంది. ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 160 సీట్లకు గాను 132 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. మక్తల్‌లో బాలికల స్కూల్, కళాశాల ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు. స్కూల్‌లో 480 సీట్లకు గాను 426 మంది, కళాశాలలో ఎంపీసీ, బైపీసీ 160 సీట్లకు గాను 119 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు.

అద్దె భవనాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారు? సొంత భవనాలు మంజూరయ్యాయా?

స్కూల్స్ అద్దె భవనాల్లో కొనసాగుతున్నా యజమానుల ద్వారా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నారాయణపేట గురుకుల కళాశాల భవనానికి కిటికీలు లేకపోవడంతో ఏర్పాటు చేయించాం. వల్లంపల్లి రోడ్‌లో ఇరుకు గదులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నారాయణపేటలోని శ్యాసన్‌పల్లి మార్గంలో ఐదెకరాల భూమిని గురుకుల పాఠశాల, కళాశాలకు కేటాయించారు. భవన నిర్మాణానికి నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపుతాం.

సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం దరఖాస్తు గడువు ఎప్పటి వరకు ఉంది?

అల్ప సంఖ్యాక వర్గలైన ముస్లిములు, సిక్కులు, జైనులు, పార్శిలు విదేశాల్లో ఉన్నత విద్య చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఓవర్సీస్ పథకాన్ని అమలు చేస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.ఐదు లక్షల లోపు ఉండాలి. ఎంపికైన వారికి స్కాలర్‌షిప్ కింద రూ.20 లక్షలు రెండు విడతల్లో వస్తాయి. ఈ పథకానికి ఆన్‌లైన్‌లో ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలి.

హుండీ ఆదాయం రూ.79.68 లక్షలు

- కురుమూర్తిలో గత ఏడాది కంటే రూ.13,63,639 అధికం



ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

చిన్నచింతకుంట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి రూ.79,68,810 ఆదాయం సమకూరింది. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో మొదటి సారి హుండీ లెక్కించగా రూ.25,54,805, రెండోసారి లెక్కింపులో రూ.22,78,894, మూడో సారి సోమవారం లెక్కింపులో రూ.31,35,111 ఆదాయం సమకూరింది. మూడుసార్లు కలిపి మొత్తం రూ.79.68 లక్షల ఆదాయం వచ్చింది. గత ఏడాది రూ.66,5,000 ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కంటే రూ.13,63,639 ఎక్కువ ఆదాయం వచ్చింది. ఈవో మదనేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, పాలక సభ్యులు పాల్గొన్నారు.

పేట నర్సింగ్ కాలేజీని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ బెన్‌షాలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ తదతరులు

నారాయణపేట టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లాకు మంజూరైన నర్సింగ్ కళాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌లో విధానంలో హైదరాబద్ నుంచి సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో ఆరోగ్య ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా అప్పక్‌పల్లి మెడికల్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన నర్సింగ్ కాలేజీని ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలం, సూపరింటెండెంట్ రాంకిషన్, డీఎంఅండ్‌హెచ్‌వో సౌభాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటకు రూ.67 కోట్ల రుణమాఫీ



నాల్గో విడత కింద జిల్లాకు లబ్ధి

- ఇప్పటికే మూడు విడతల్లో రూ.520 కోట్ల రుణాలు చెల్లించిన ప్రభుత్వం
- బ్యాంకుల వద్దకు పరుగెత్తిన రైతులు



నారాయణపేట కెనరా బ్యాంకు వద్ద రైతులు

నారాయణపేట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ రైతు రుణమాఫీలో భాగంగా నాల్గో విడతలో నారాయణపేట జిల్లాకు రూ.67 కోట్ల లబ్ధి చేకూరింది. రైతాంగానికి రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేశారు. ఇపటికే మూడు విడుతల్లో రుణమాఫీ చేయగా, నాల్గో విడతకు సంబంధించిన జాబితాను ఈ నెల ఒకటిన ప్రభుత్వం విడుదల చేసింది. మాఫీ వివరాలను రైతుల ఫోన్లకు మెసేజ్‌ల ద్వారా పంపింది. నారాయణపేట జిల్లాలో 99,837 మంది రైతులు ఉండగా, ప్రభుత్వం మూడు విడుతల్లో 59,839 మంది రైతుల రూ.520 కోట్ల రుణాలను మాఫీ చేసింది. తాజాగా నాల్గో విడత కింద 6,972 మంది రైతులకు సంబంధించి రూ.67 కోట్ల రుణాలు మాఫీ చేసింది. దాంతో జిల్లా వ్యాప్తంగా నాలుగు విడుతల్లో రూ.587 కోట్ల రైతు రుణాలు మాఫీ అయ్యాయి. విషయం తెలుసుకున్న రైతులు బ్యాంకులకు వెళ్లి రుణమాఫీ అయ్యింది కానిది చెక్ చేసుకున్నారు.

నాలుగో విడతలో రుణమాఫీ వచ్చింది



నేను నారాయణపేట కేనరా బ్యాంకులో రూ.1,59,831 అప్పు తీసుకోగా, మాఫీ అయినట్లు ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. రుణమాఫీ వల్ల బ్యాంకు అప్పు తీరి, వ్యవసాయానికి మేలు చేకురింది.

- రమేష్ నాయక్, రైతు, బోయిన్‌పల్లి తండా, నారాయణపేట మండలం

నేటి నుంచి ఫాస్ట్‌ట్రాక్

ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి..

నేడు గ్రామానికి రానున్న ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి

6

ట్రాక్టర్ ఇంజన్ మీద పడటంతో వ్యక్తి మృతి

జడ్చర్ల మండలంలో ఘటన

6

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మహబూబ్‌నగర్
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య బ్యాంకు) రి.నం. 20942
పోస్టు బాక్స్ నం. 14, జిల్లా కోర్టు రోడ్, ప్రధాన కార్యాలయము, మహబూబ్‌నగర్-509 001
మహాజన సభ సమావేశపు నోటీసు
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ మహబూబ్‌నగర్ యొక్క మహాజన సభ సమావేశము తేది:18-12-2024 బుధవారము ఉదయం 11 గంటలకు డీసీసీ బ్యాంకు ఆడిటోరియం, ప్రధాన కార్యాలయం, మహబూబ్‌నగర్ నందు గౌరవ బ్యాంకు అధ్యక్షులు శ్రీ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. కావున గౌరవ సభ్యులందరూ సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.
తేది: 02-12-2024 సం/- ముఖ్య కార్యనిర్వహణ అధికారి

పాలమూరులో ఈదురు గాలులు

- తుఫాన్ ప్రభావంతో చల్లబడిన వాతావరణం
- గజగజ వణుకుతున్న ప్రజలు
- వరి పంట కోయని రైతుల్లో ఆందోళన

మహబూబ్‌నగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఫెంగల్ తుఫాను ప్రభావం పాలమూరును తాకింది. సోమవారం రోజంతా ఆకాశం మేఘావృతం కాగా, సాయంత్రం తుపర పడింది. ప్రస్తుతం చలి తగ్గినా, తుఫాను వల్ల వాతావరణం చల్లబడి ఈదురు గాలులు వీస్తుండటంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. బలమైన గాలులు వీస్తుండటంతో వాహనాలపై తిరిగేవారు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం తుంపర వాన పడటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇంకా 30 శాతం మేర వరిపంట కోయాల్సి వస్తోంది. వర్షం పడితే పొలాలు తడిసి, చేను కోయడానికి వీలు లేకుండా పోతుందని రైతులు భయపడుతున్నారు. తొందరగా పంట కోసుకోవాలని వరికోత మిషన్ల చుట్టూ తిరుగుతున్నారు. సోమవారం జిల్లాలో 28 డిగ్రీల గరిష్ఠ, 23.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

లారీ, బస్సు ఢీకొని ఒకరి మృతి

- బస్సును వెనుక నుంచి ఢీకొన్న లారీ
- భయపడి బస్సులోంచి కిందకు దూకిన ఒక ప్రయాణికుడు
- మీదనుంచి బస్సు వెళ్లడంతో దుర్మరణం

కృష్ణ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): లారీ, బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బస్సు డ్రైవర్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట డిపోకు చెందిన బస్సు కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుంచి 90 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళ్తోంది. బస్సు గూడెబల్లూరు శివారులోని తెలంగాణ, కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టు వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. దాంతో బస్సులో ముందు భాగంలో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కటిక సురేష్(40) కిందకు దూకాడు. దూకి, కిందపడటంతో బస్సు టైరు అతని మీదుగా వెళ్లి, అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులోనే ఉన్న అతని భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. బస్సు వెనుక భాగంలో దెబ్బతినగా, మిగతా ప్రయాణికులకు ఏం కాలేదు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నవీద్ మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

బస్సు నిదానంగా వెళ్లడంతో తప్పిన ఎక్కువ ప్రాణనష్టం

ఆదివారం అమావాస్య సందర్భంగా పాలమూరు జిల్లా వాసులు చాలా మంది దేవసూగూరు సూగురేశ్వర ఆలయానికి దర్శనం కోసం వచ్చారు. రాత్రి అక్కడే నిద్రించి, తెల్లవారుజామున దేవసూగూరు వద్ద హైదరాబాద్ వెళ్తున్న బస్సులో 30 మంది ఎక్కారు. దాంతో టికెట్లు ఇవ్వడానికి బస్సు మెల్లగా వెళ్లమని కండక్టర్ డ్రైవర్‌కు చెప్పాడు. డ్రైవర్ బస్సును మెల్లగా నడుపుతున్నాడు. బస్సు వేగంగా వెళ్లిఉంటే ఎత్తుగా ఉన్న రోడ్డు నుంచి బస్సు పొలాల్లో కిందపడి ఎక్కువ ప్రాణనష్టం జరిగేదని ప్రయాణికులు తెలిపారు.

కోస్గి అభివృద్ధికి రూ.353 కోట్ల నిధులు

కోస్గి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కోస్గి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.353 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆరు నెలలుగా ఓ ప్రైవేటు సంస్థతో సర్వే చేయించింది. మరో 25 ఏళ్లకు సరిపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను, అంచనాను ప్రభుత్వానికి పంపారు. ప్రధానంగా తాగునీటి శాశ్వత పరిష్కారం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, సీసీ రోడ్లు, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, చెరువుల వద్ద నీటి శుద్ధీకరణ యంత్రాల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నారు. మొదటి విడతగా తాగునీటి పైప్‌లైన్ పనులను, నీటి ట్యాంకులను నిర్మించనున్నారు. తరువాత డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు. నిధులు మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు బెజ్జురాములు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



మాట్లాడుతున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నారాయణపేట టౌన్/దామరగిద్ద, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూముల ద్వారా ఎంతో మంది జీవనం సాగిస్తున్నారని.. అలాంటి వారికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు... న్యాయబద్ధంగా ఎన్నో రోజుల నుంచి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే రద్దు చేయాలన్నారు. సీపీఐఎంఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి

పాసిజాన్ని మతోన్మాదాన్ని పెంపొందించే సామ్రాజ్యవాదులను వ్యతిరేకించాలని అదే నిజమైన దేశభక్తి అని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సోమవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు కేజీ చందర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్, కృష్ణ మాట్లాడారు.

సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి బి.రాము, డివిజన్ కార్యదర్శి కె.కాశినాథ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, యాదగిరి, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్, నాయకుడు ఉదయ్, రైల్వే ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేష్, కొండ నర్సింహులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

కస్సు.. బుస్సు.. నర్సు



- ● రోగులు, వారి బంధువులతో దురుసు ప్రవర్తన
- ● విధుల పట్ల నిర్లక్ష్యం చేయడంతో నిండు ప్రాణం బలి
- ● ఇద్దరు నర్సులను విధుల నుంచి తొలగింపు
- ● జనరల్ ఆసుపత్రిలో మారని కొందరు నర్సింగ్ సిబ్బంది తీరు

సేవకు మారు పేరు అంటే నర్సు... డాక్టరు కేవలం ట్రీట్‌మెంట్ మాత్రమే ఇస్తారు. కానీ, ఆ ట్రీట్‌మెంట్ ఇస్తూ రాత్రింబవళ్లు కాపాడేది మాత్రం నర్సు. అలాంటి వైద్య వృత్తిలో ఉండే కొందరు నర్సులు వారి వృత్తికే కలంకం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పట్ల దురుసుగా మాట్లాడటమే కాకుండా వారి విధుల పట్ల కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇదే కారణంతో ఓ నిండు ప్రాణం బలి కావడానికి పరోక్షంగా కారణమయ్యారు. దీంతో వారిని విధుల నుంచి కూడా తొలగించారు.

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే పట్టించుకోరు అనే పేరు రావడానికి ప్రధాన కారణం నర్సులే అనడంలో సందేహం ఏమాత్రం లేదు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల బంధువులతో మాట్లాడితే మొదట మాట్లాడటానికి కూడా భయపడుతున్నారు. ఏదైనా చెబితే మమ్మల్ని పట్టించుకోరేమోనని భయపడుతూ చెప్పడం చూస్తే నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో తెలుస్తోంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, బంధువుల పట్ల నర్సుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉన్నది.

● 11:30 గంటలకు ట్రీట్‌మెంట్...

ఉదయం డాక్టర్లు అన్ని వార్డుల్లో రౌండ్స్ వేసుకొని నిదానంగా రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కేస్‌షీట్‌లో ట్రీట్‌మెంట్ రాసి వెళతారు. కానీ ఆ ట్రీట్‌మెంట్ రోగికి అందాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిందే. ఉదయం 10 గంటలకు వారికి డాక్టర్ ఇచ్చిన ట్రీట్‌మెంట్ మొదలు పెట్టాలి. కానీ 11:30 తర్వాత అది మొదలవుతుంది. అప్పటి వరకు నొప్పి వచ్చినా.. జ్వరం వచ్చినా ఆగాల్సిందే. మళ్లీ ఉదయం డ్యూటీ అయిపోయినా వెళ్లి రాత్రికి డ్యూటీకి వచ్చిన వారు రాత్రి 10 గంటల తర్వాత ట్రీట్‌మెంట్ ఇస్తారు. అప్పటి వరకు రోగులు వేచి చూడాల్సిందే.

● నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి...

గండీడ్ మండలం ఆశిరెడ్డిపల్లికి చెందిన రజిత మూడో కాన్పు కోసం జనరల్ ఆసుపత్రికి వచ్చారు. వైద్యులు ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేయగా మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత కడుపునొప్పి రావడంతో ఆమెను ఐసీయూలో జాయిన్ చేశారు. కానీ ఆమె గురువారం తెల్లవారుజామున ఐసీయూ లోనే మరణించింది. అయితే మృతురాలు రాత్రంతా కడుపునొప్పితో బాధపడుతూ నర్సింగ్ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, ఆ కారణంగానే చనిపోయిందని మృతురాలి బంధువులు ఆందోళన చేశారు.

గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోలేదు. ప్రతి వార్డులోనూ ఇదే నిర్లక్ష్యం కొనసాగుతోంది. అయితే విచారణ చేపట్టిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ రోగి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని తేలడంతో ఇద్దరు నర్సులను సస్పెండ్ చేశారు.



రోగికి సేవలందిస్తున్న నర్సు(ఫైల్)

● రోగి బంధువులతో ఇష్టారీతిన..

మంచంపై ఉన్న రోగి ఏదైనా నొప్పి అవుతుందనో... తినాలనో అడగడానికి నర్సు వద్దకు వెళితే కస్సు.. బుస్సు మంటూ రోగి బంధువులపై ఎగిరి పడుతున్నారు. కనీసం సెలైన్ అయిపోయిందని చెప్పడానికి వెళ్లినా, మందుగోలి ఏది వేసుకోవాలని అడగడానికి వెళ్లినా దురుసుగా మాట్లాడుతున్నారు. ఎప్పుడు ఏదో ఒకటి అడుగుతూనే ఉంటారు... మీకు పనీపాట లేదా అంటూ తిట్ల పురాణం కూడా స్టార్ట్ చేస్తారు. కొందరు సిస్టర్లు అనరాని మాటలు కూడా అంటున్నారని రోగి బంధువులు వాపోతున్నారు. ఇక చేసేదేమి లేక బిక్కుబిక్కుమంటూ రోగులు, వారి బంధువులు కాలం వెళ్లదీస్తున్నారు.

● నర్సులకు ఓపిక లేదు..



మా బాబు హాస్టల్‌లో ఉంటాడు. జ్వరం రావడంతో ఇక్కడికి వచ్చాను. అయితే డాక్టర్లు వచ్చి నిదానంగా అడిగి మందులు రాస్తున్నారు. కానీ నర్సులకు అంత ఓపిక లేదు. ఏది చెప్పినా అరుస్తూ చెబుతున్నారు. నిదానంగా చెప్పరు. డాక్టర్లకు అంత ఓపిక ఉన్నప్పుడు నర్సులకు కూడా అంతే ఓపిక ఉండాలి. ఏది అడిగినా సమాధానం చెప్పరు.

- ఆశమ్మ, రోగి బంధువు, టంకర

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు...

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పట్ల డాక్టర్లు గానీ, నర్సింగ్ సిబ్బంది గానీ ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదు. ఇకపై ప్రతి వార్డులో ఉన్న రోగులు, వారి బంధువులతో ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ఎవరైనా నర్సింగ్ సిబ్బంది దురుసుగా మాట్లాడినా... ప్రవర్తించినా వారిని విధుల నుంచి తొలగిస్తాం. నర్సింగ్ వృత్తి పవిత్రమైంది. ఆ వృత్తికి కలంకం తేవొద్దు. రోగులు, వారి బంధువులు ఎంతో బాధతో, కష్టంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు. వారితో ఆప్యాయంగా మాట్లాడాలి, పలకరించాలి. అంతేగానీ కస్సు, బుస్సు అంటే సహించేది లేదు..

- డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్

● ఏం అడిగినా కస్సు బుస్సుమంటారు..

మా అత్తమ్మకు అనారోగ్యంగా ఉండటంతో గత నాలుగు రోజుల కిందట ఆసుపత్రిలో చేర్పించాం. అయితే అమ్మా గ్లూకోజు అయిపోయింది.. జర చూడు అని అడిగినా... కస్సు బుస్సుమంటూ తిడుతున్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లినా వచ్చిన తర్వాత ఎక్కడికి వెళ్లావని కోప్పడతారు. నేను చెప్పినట్లు మా ఫోటోలు వేయకండి.. లేదంటే మమ్మల్ని పట్టించుకోరు.

- వెంకటమ్మ, రోగి బంధువు, ధన్వాడ

నిండుకున్న గోదాములు

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టినప్పటికీ రాలేదు. నెల దాటిపోయినప్పటికీ బియ్యం గోదాములకు చేరలేదు.

రేషన్ సరఫరాలో ఆలస్యం

సివిల్ సప్లయ్ గోదాములు, రేషన్ దుకాణాలకు సకాలంలో రావాల్సిన బియ్యం రాకపోవటంతో గోదాములు, రేషన్ దుకాణాలు మూసుకున్నారు. బియ్యం లేక వెలవెలబోతున్నాయి. ఆహార భద్రత కార్డులకు సరఫరా చేసే బియ్యం అందించే పౌర సరఫరాల సంస్థ కార్యకలాపాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకృతం చేయటంతో ఈ సమస్య వచ్చిందనే ప్రచారం సాగుతోంది. దీంతో రాష్ట్రంలో, దేశంలో ఎక్కడ బియ్యం అవసరం ఉంటే అక్కడకు బియ్యాన్ని పంపిస్తున్నారు.

ఇక్కడ సమస్య వచ్చి పడింది. మిల్లర్ల నుంచి రావాల్సిన సీ ఎంఆర్ తిరిగిరాకపోవటం, ఇక్కడ ఉన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు చేరవేయటంతో ప్రస్తుతం ఇక్కడ సమస్య వచ్చి పడింది. లబ్ధిదారులకు అందించాల్సిన రేషన్ సైతం పంపిణీలో ఆలస్యం అవుతోంది. ఈ విషయంలో అధికార, ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో జోక్యం చేసుకుని సామాన్యులకు సకాలం లో రేషన్ అందేలా చూడాలని కోరుతున్నారు.

ప్రజా పంపిణీలో ఇబ్బందులు రానివ్వం



రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందించే విషయంలో ఎలాంటి సమస్యలు రానివ్వం.. కాస్త ఆలస్యం అవుతున్నప్పటికి వారికి రావాల్సి కోటా నెల వారిగి అందుతుంది. ఈ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదు. వారికి న్యాయంగా రావాల్సిన బియ్యం అందజేస్తాం.

- ఆవుల స్వామికుమార్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి

నల్లమలలో నిప్పు పెడితే చర్యలు

- ● అటవీ రేంజ్ అధికారి చంద్రశేఖర్ వెల్లడి
- ● నల్లమలలో జరిగే అగ్ని ప్రమాదాలు, వాటి నివారణపై అడవి సిబ్బందికి అవగాహన



కొల్లాపూర్‌లో అటవీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న రేంజర్ చంద్రశేఖర్

కొల్లాపూర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ నల్లమల అటవీ రేంజ్ పరిధిలో నిప్పు పెడితే వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కొల్లాపూర్ ఫారెస్టు రేంజ్ అధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం పట్టణంలోని టింబర్ డిపో పరిధిలో కొల్లాపూర్ అటవీ రేంజర్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బందికి అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ కొల్లాపూర్ అటవీ పరిధిలో ఉన్న ముక్కిడి గుండం, మొలచింతపల్లి, నార్లాపూర్, గేమ్యా నాయక్ తండా, ఎల్లూరు, అమరగిరి, సోమశిల, ఎత్తం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించేలా అటవీ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు చేపట్టినట్లు తెలిపారు. అటవీ ప్రాంతంలో అగ్ని వ్యాప్తి చెందకుండా ప్రత్యేక ఫైర్ రెస్క్యూ-2 టీంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దట్టమైన అడవుల్లోకి పశువుల, గొర్రెల కాపరులు ఎవరు కూడా వెళ్లొద్దన్నారు. కేవలం మైదాన ప్రాంతంలో వాటిని మేపాలని ఆయన సూచించారు.

నల్లమల సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అటవీ అధికారులకు, సిబ్బందికి సహకరించాలన్నారు. అటవీ ప్రాంతంలోకి అగ్గి పెట్టెలు కానీ ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు తీసుకువెళ్లకుండా అటవీ సిబ్బంది అడ్డుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వారంలో ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అడవి చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అటవీ అధికారులు ముజీబ్ ఘోరి, కాషన్న, భయ్యన్న, శివ, నీలేష్, జయరాజ్, మల్లేష్, మంజుల, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు

చేనేత వస్త్ర ప్రదర్శన

- కలెక్టరేట్‌లో ప్రారంభించిన అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల సందర్భంగా చేనేత, జౌళిశాఖ జిల్లా సహాయసంచాలకుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చేనేత సహకారం సంఘాలు ఉత్పత్తి చేసిన వస్త్ర ప్రదర్శన స్టాల్‌ను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన చేనేత, జౌళిశాఖ ఉత్పత్తులను, వస్త్రాలను పరిశీలిస్తూ ఈ నెల 9 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన ఉంటుందని, ఈ వస్త్రాలు అమ్మకాలు చేయనున్నట్లు తెలిపారు. వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని సూచించారు. చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకుడు డి.బాబు, డీపీఆర్‌వో శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారిణి ఇందిర, చేనేత జౌళిశాఖ ఏడీవో లావాణ్య తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి ఏర్పాట్లు పూర్తి



మల్దకల్ గోపురానికి కలశాలను వితరణ చేసిన భక్తులు

మల్దకల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగనున్న మల్దకల్ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మొదటి రోజైన 5వ తేదీ గురువారం దేవాలయ ఆవరణలో జరుగనున్న మహాకుంభాభిషేకం, మహారుద్రయాగం సంబంధించిన ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తిచేశారు. 5వ తేదీన ప్రధాన దేవాలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు శివాలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహా రుద్రయాగం జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు మాట్లాడుతూ పండితులు వాసుదేవాచారి, రమేశాచారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 5వ తేదీన మంత్రాలయం పీఠాధిపతులు 1008 సుబుదేంద్ర తీర్థ స్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

స్వామి దేవాలయానికి గోపుర కలశాల వితరణ

మల్దకల్ మండల కేంద్రానికి చెందిన సింగిరేడు ఈదమ్మ, బూదయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు లక్ష రూపాయల విలువజేసే 10 గోపుర కలశాలను దేవాలయ పండితుడు రమేశాచారికి అందజేశారు. ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి, దాత కుటుంబ సభ్యులు పావని, జ్యోతిశ్రీతో పాటు నరేందర్ కంసలి క్రిష్ణ, నరేందర్‌గౌడు, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

పరిశ్రమలో కార్మికుడి మృతి

ఎర్రవల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామ శివారులో ఉన్న ఓ పరిశ్రమలో కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారి కథనం ప్రకారం.... పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికుడు సోమవారం తెలవారుజామున మృతి చెందినట్లు తెలిసింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, కంపెనీ సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా కార్మికుడి స్వరాష్ట్రమైన బిహార్‌కు తరలించినట్లు సమాచారం.

ఈ విషయంపై ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, విషయం తెలుసుని విచారించామని, ఆ కార్మికుడిది సహజ మరణమని తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసిందన్నారు. ఎలాంటి ప్రమావదశాత్తూ మరణం కాకపోవడంతో ఫిర్యాదు అందలేదన్నారు. కంపెనీ హెచ్‌ఆర్‌ను కూడా 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా తాను హైదరాబాద్‌లో ఉన్నానని, తనకు విషయం తెలియదని దాటవేశారు.

నేటి నుంచి ఫాస్ట్‌ట్రాక్

- ● ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



సెప్టెంబరులో ఉదండాపురం నిర్వాసితుల పునరావాస కేంద్రాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. గత నెలలో ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలంటూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. నిర్వాసితుల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్‌తో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. అందుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉదండాపూర్‌కు కమిషనర్ రానున్నారు.

ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ఉదండాపూర్, వల్లూరు గ్రామాలతో పాటు ఐదు తండాలు ముంపునకు గురవుతున్నాయి. ముంపు గ్రామాలలో సామాజిక, ఆర్థిక గణన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి రూ.16లక్షల పరిహారం అవార్డు చెల్లించేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో, రెండు నెలల క్రితం గడువు ముగిసింది. అవార్డు చెల్లించకపోవడంతో పాటు గడువు సైతం ముగియడంతో అవార్డును పెంచి నిర్వాసితులకు రూ.25లక్షల పరిహారం చెల్లించాలంటూ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు.

నిర్వాసితుల కుటుంబాలలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులకు చెల్లించే పరిహారాన్ని అవార్డు ప్రకటించిన తేదీని పరిగణలోకి తీసుకోకుండా, నేటిని పరిగణలోకి తీసుకోవాలంటూ ముంపువాసులు డిమాండ్ చేసిన అంశాన్ని సైతం ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లారు. వీటితో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే వినతి మేరకు నిర్వాసితుల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్‌తో పరిష్కరిస్తామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

నేడు ఉదండాపూర్‌కు ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి రాక

జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షలో ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల అంశంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి లేవనెత్తిన అంశాలు ఫాస్ట్‌ట్రాక్‌తో పరిష్కరించేందుకు మంగళవారం ఉదయం ఉదండాపూర్‌కు ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి రానున్నారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ స్వయంగా ఫాస్ట్‌ట్రాక్‌తో సమస్యలను పరిష్కరించేందుకు రానుండటంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో ముంపువాసులు ఉన్నారు.

అలంపూరు ఆలయాలను దర్శించుకున్న చిలుకూరు అర్చకుడు



జోగుళాంబ ఆలయ ఆవరణంలో చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీహెచ్ రంగరాజన్, జోగుళాంబ ఆలయ ఈవో పురేందర్

అలంపూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని సోమవారం చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సీహెచ్ రంగరాజన్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో గణపతి పూజ, అభిషేకాలు, అమ్మవారి ఆలయంలో అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఆలయ విశిష్ట తలు వివరించి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. చిలుకూరు వెంకట్రామ య్య శెట్టి తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విదేశాల్లో ఉన్నత చదువు కోసం మైనార్టీ విద్యార్థులు ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం ద్వారా 2024 సంవత్సరానికి సంబంధించి స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎంపీ రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు.


అర్హులైన వారు ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులను 25 జనవరి, 2025లోగా జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ట్రాక్టర్ ఇంజన్ మీద పడటంతో వ్యక్తి మృతి

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పండించిన వడ్లను నింపుకునేందుకు తీసుకెళ్లిన ట్రాక్టర్ బోల్తా పడడంతో ట్రాక్టర్ ఇంజన్ మీద పడి అంబటాపూర్ గ్రామానికి చెందిన తానెం యాదయ్య(36) మృతి చెందాడు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు... జడ్చర్ల మండలంలోని అంబటాపూర్ గ్రామానికి చెందిన తానెం యాదయ్య వడ్లు నింపేందుకు కిష్టారం గ్రామానికి చెందిన పాలెమోని కుమార్ ట్రాక్టర్‌ను తీసుకున్నాడు. కిష్టారం, అంబటాపురం గ్రామం మధ్యలో ఉన్న వాగు వద్ద ట్రాక్టర్‌ను రివర్స్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ట్రాక్టర్ నడుపుతున్న తానెం యాదయ్యపై ట్రాక్టర్ ఇంజన్ పడడంతో తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య తానెం బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కర్నూల్‌లో మానవపాడు వాసి మృతి

మానవపాడు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కార్పెంటర్ సామాగ్రి కొనుగోలు చేసేందుకు కర్నూల్‌కి వెళ్లి రోడ్డు ప్రమాదంలో మానవపాడు వాసి నారాయణచారి మృతి చెందిన ఘటన సోమవారం కర్నూల్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన నారాయణఆచారి వృత్తి రీత్యా కార్పెంటర్ పనిచేస్తుంటాడు. సోమవారం సామగ్రిని కొనుగోలు చేసేందుకు కర్నూల్ వెళ్లాడు. సామగ్రిని తీసుకుని బళ్లారి చైరస్తా దగ్గర రోడ్డుపై నడిచి వస్తుండగా లారీ తనపైకి దూసుకువచ్చి ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడని కుటంబ సభ్యులు కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



సదా మీ సేవలో..

అచిరకాలంలోనే ఆశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి

గద్వాల జిల్లా : 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా : 8374394441
నారాయణపేట జిల్లా : 9985456557
వనపర్తి జిల్లా : 9010937550

పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 9985411170

వైకల్యాన్ని జయించారు

విజయకేతనం ఎగురవేశారు..

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

వికలత్వంతో జీవన గమనంలో ఎదురవుతున్న ఆటంకాలకు, సమస్యలకు కుంగిపోలేదు. తాము ఏమీ చేయలేమన్న నిరాశకు గురి కాలేదు. కుటుంబానికి భారం కాకూడదని అనుకున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. స్వశక్తితో జీవనం సాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారిలో కొందరిని 'ఆంధ్రజ్యోతి' పలుకరించింది. వారు సాధించిన విజయాలు.. బతుకుబాటలో ఎదుర్కొన్న సమస్యలను, పట్టుదలతో వాటిని పరిష్కరించుకొన్న తీరును తెలుసుకున్నది. ఆ వివరాలతో.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

\- న్యూస్ నెట్‌వర్క్ (ఆంధ్రజ్యోతి)

ఆత్మవిశ్వాసంతో ముందడుగు

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌కు చెందిన కె.సంధ్య ఒకటవ తర గతి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివారు. ఇంటర్ మొద టి సంవత్సరం వరకు జీవితం సాఫీగా సాగిన ఆమె జీవితం ఒక్కసారిగా అంధకారమైంది. తీవ్ర జ్వరంతో పాటు, మెదడుకు సంబంధించిన వ్యాధి సోకింది. కళ్లకు అను సంధానంగా ఉండే నరాలు పని చేయక కంటిచూపును కోల్పోయింది. చికిత్స కోసం ఎన్ని ఆసుపత్రులకు తిరిగినా ఫలితం లేకపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు నిస్సహా యస్థితిలో ఉండిపోయారు. అదే క్రమంలో ఆమె కోమాలోకి వెళ్లింది. కొన్నాళ్లకు కోలుకొని ఇంటి వద్దే ఉండిపోయింది.

జీవితాన్ని మార్చిన ఫోన్ కాల్

కె.సంధ్య ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు రాజు అనే వ్యక్తిని ప్రేమించింది. కాని కంటి చూ పు కోల్పోవడం, అనారోగ్య కారణాలతో అతడికి దూరమయ్యింది. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆమె కు రాజు నుంచి ఫోన్ వచ్చింది. కాంపిటీటివ్ పరీక్షలకు నోటిఫికేషన్ పడింది అప్లై చెయ్యి అని చెప్పాడు. కానీ తాను కంటి చూపు కోల్పోయా నని చెప్పడంతో ఆమె చెప్పడంతో షాక్‌కు గుర య్యాడు. వెంటనే ఆమె ఉన్న చోటును తెలుసు కొని ఇంటికి వెళ్లాడు. తన తల్లిదండ్రులు ఒప్పు కోక పోయినా, ఆమె తల్లిదండ్రులను ఒప్పించాడు. 2012లో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం వారికి ఇద్దరు ఆడపిల్లలు. అందులో ఒకరు ఆరవ తరగతి, మరొకరు నాలుగవ తరగతి చదువుతు న్నారు. రాజు ఇంటర్నెట్ షాప్ పెట్టుకొని జీవనం సాగించారు.

అన్నీ తానయ్యాడు.. అండగా నిలిచాడు..

సంధ్యకు భర్త రాజు అండగా నిలిచారు. ఆమె భవిష్యత్తుకు భరోసా ఇచ్చి ప్రోత్సహించారు. దీంతో ఆమె ఇంటర్‌తో ఆగిపోయిన చదువును ముందుకు సాగించారు. డిగ్రీ, పీజీ పూర్తి చేసింది. వైకల్యాన్ని పట్టించుకోకుండా పోటీ పరీక్షలకు చద వడం ప్రారంభించారు. యూట్యూబ్‌లో పాఠాలు విన్నారు. తెలియని విషయాలను గూగుల్ అసి స్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇలా రోజుకు 13 గంటలు కష్టపడి చదువుకున్నారు. యూజీసీ నెట్‌లో జేఆర్‌ఎఫ్‌లో మొదటి సారే ఉత్తీర్ణత సాధించి అర్హత పొందారు. 2024, ఫిబ్రవరిలో టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష రాసి అర్హత సాధించారు. సివిల్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. ఆరు నెలలు ఉద్యోగం చేసి, ఆ తర్వా త మళ్లీ పోటీ పరీక్షలు రాశారు. గ్రూపు-4లోనూ ఉద్యోగం సాధించారు. మళ్లీ ఆగస్టులో గురుకుల డిగ్రీ అధ్యాపక పోస్టులకు సంబంధించి పరీక్ష రాసి, విజయం సాధించారు. ప్రస్తుతం జడ్చర్ల లోని గిరిజన గురుకుల కళాశాలలో డిగ్రీ అధ్యాప కురాలిగా ఉద్యోగం చేస్తున్నారు. అందుకోసం వా రు హైదరాబాద్ నుంచి జడ్చర్ల హౌసింగ్ బోర్డుకు వచ్చి స్థిరపడ్డారు.


విద్యార్థిని సహాయంతో కళాశాలకు వెళ్తున్న అధ్యాపకురాలు సంధ్య

చదువును నమ్ముకుంటే విజయం

జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయి. అన్నింటినీ ఆలోచిస్తూ కూర్చుంటే ముందుకు వెళ్లలేం. అధైర్యం వద్దు, ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు. చదువును నమ్ముకుంటే విజయం సొంతం అవుతుంది. వికలత్వం అంటే ఒకరిపై ఆధారపడి బతకడం కాదు. తన కాళ్ల మీద తాను బతకడం నేర్చుకోవాలి. అది చదువుతోనే సాధ్యమవుతుంది. నా విజయానికి భర్త చేయూతనిస్తే, పట్టుదల జీవితంలో ముందుకు పోవడం నేర్పించింది.

\- సంధ్య

ఆత్మవిశ్వాసమే పునాదిగా..

నారాయణపేట, (ఆంధ్రజ్యోతి) : మహబూబ్ నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం చింతల్ తండాకు చెందిన కల్యానాయక్ పుట్టుకతోనే దివ్యాంగుడు. నడవలేని పరిస్థితి ఉన్నా, ఆత్మ విశ్వాసంతో విద్యాభ్యాసం చేశాడు. నాలుగవ తర గతి వరకు తండాలో, ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ పాఠ శాలలో చదువుకున్నాడు. దివ్యాంగుల గృహంలో ఉంటూ ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. దివ్యాంగుల కోటా, బ్యాక్‌లాగ్ పోస్టులో 2011లో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. మునిసిపాలి టీలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తిం చారు. 2018లో జూనియర్ అసిస్టెంట్‌గా పదో న్నతి పొందారు. 2022లో వసంతలక్ష్మిని వివా హం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు న్నారు. పెద్దకుమారుడు భరత్ ఆరవ తరగతి, చిన్న కుమారుడు ప్రణీత్ మూడవ తరగతి చదువుతున్నారు.


ట్రైసైకిల్‌పై రాకపోకలు సాగిస్తున్న కల్యానాయక్

కొబ్బరిబోండాల వ్యాపారంతో జీవనం


కొబ్బరిబోండాలు విక్రయిస్తున్న చంటి

గద్వాల న్యూటౌన్ (ఆంధ్రజ్యోతి) : జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన బాబు చంటి దివ్యాంగుడు. చిన్నతనంలోనే పోలియో వ్యాధి సోకి ఎడమ కాలు ఎదగలేదు. అయినా నిరాశ పడకుండా డిగ్రీ వరకు చదువుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేశారు. కొబ్బరి బోండాల వ్యాపారాన్ని ప్రారంభించాడు. తాను అభివృద్ధి చెందుతూనే మరికొందరు దివ్యాంగు లకు అండగా నిలిచాడు. జిల్లా కేంద్రంలోనే మరికొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే అధికారులు, వైద్యులతో మాట్లాడి దివ్యాంగులకు రుణాలు మంజూరుకు సహకరిస్తున్నారు. అవసరమైన వీల్‌చైర్లు, పరిక రాలను అందించేలా కృషి చేస్తున్నారు. సదరం ధ్రువపత్రాలు ఇప్పించి, పింఛన్లు అందేలా చూస్తున్నారు. అవింకో అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా జిల్లాలోని 400 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ వీల్‌చైర్లు అందించారు. దివ్యాంగుల పెళ్లిళ్ల సమయంలో పుస్తెలు, వెండి మెట్టెలు ఇప్పిస్తున్నారు. వికలత్వం శాపం కాకూ డదని, వారు స్వయం ఉపాధితో ఎదిగేలా సాధ్య మైనంత మేర తోడ్పాటు నందిస్తానని చంటి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

ఒకవైపు వ్యాపారం.. మరో వైపు రాజకీయం..


ఖిల్లాఘణపురంలో కిరాణం నిర్వహిస్తున్న గంజాయి రమేష్

వనపర్తి అర్బన్ (ఆంధ్రజ్యోతి) : చిన్నప్పుడే పోలియో సోకి రెండు కాళ్లు పనిచేయకుండా పోయాయి. అయినా అధైర్యపడలేదు. స్వయం కృషితో ఒకవైపు వ్యాపారంలో, మరో వైపు రాజకీయ రంగాల్లో ఎదుగుతున్నాడు. అతడే వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపూర్ గ్రామానికి చెందిన గంజాయి రమేశ్. ఇంటర్ వరకు చదువుకున్నాడు. కొన్నాళ్లు ఎస్‌టీడీ బూత్ నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం బ్యాంకు నుంచి మూడు లక్షల రుణం తీసుకొని గ్రామంలో కిరాణా వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుతం హోల్‌సేల్ దుకాణంగా అభివృద్ధి చేశాడు. మూడు దశాబ్దాలుగా రాజకీయ ప్రస్థానంలో, కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. కుమారుడు సాయికుమార్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. కుమార్తె సాయిశ్రీహర్ష కూడా ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని, విదేశాలకు వెళ్లేందుకు సిద్ధం అవుతోంది. తన విజయ ప్రస్థానంలో సతీమణి యాదమ్మ తోడ్పాటు నందిస్తోందని రమేశ్ తెలిపారు.

రేషన్ డీలర్‌గా ఉపాధి


రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీ చేస్తున్న యాదయ్య

భూత్పూర్, (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మునిసిపల్ కేంద్రానికి చెందిన యాదయ్య పుట్టుకతోనే దివ్యాంగుడు. రెండు కాళ్లు పని చేయకపోయినా స్నేహితుల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. ఇంటర్, డిగ్రీ అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో బీఏ, బీఈడీ పూర్తి చేశారు. కొన్నేళ్లపాటు ఉద్యోగం కోసం ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. 2011లో గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. యాదయ్య డీలర్‌షిప్ దరఖాస్తు చేసుకోవడంతో అవకాశం లభించింది. అప్పటి నుంచి డీలర్‌గా కొనసాగుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. డీలర్‌షిప్ నుంచి వచ్చే ఆదాయం సరిపోవడం లేదని, దివ్యాంగుల పింఛన్ కూడా రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవాలని ఆయన కోరుతున్నారు.

షాట్‌పుట్‌లో రాణిస్తున్న జోసెఫ్

నారాయణపేట (ఆంధ్రజ్యోతి) : కోస్గీ పట్ట ణానికి చెందిన జోసెఫ్ చిన్నప్పటి నుంచి ఆర్థోపెడిక్ సమస్యతో బాధపడుతున్నాడు. కుడి చేయి పూర్తి స్థాయిలో పని చేయకపో యినా షాట్‌పుట్‌లో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటు న్నాడు. ప్రస్తుతం అతడు కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతు న్నాడు. ఫిజికల్ డైరెక్టర్ రాధిక అతడిలో ఆత్మస్థైర్యం నింపారు. కబడ్డీ, వాలీబాల్, షాట్‌పుట్ క్రీడల్లో మెళకువలను నేర్పించారు.

నిరుపేద కుటుంబం కావడంతో ప్రధానోపా ధ్యాయుడు రామకృష్ణారెడ్డి, పీడీ రాధిక, ఉపాధ్యా యులు అతడికి ఆర్థిక సాయం అందిస్తూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేం దుకు సహకరిస్తున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గత నెల 27, 28 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సొంతం చేసు కొని బంగారు పతకాన్ని సాధించాడు.


రాష్ట్రస్థాయి పోటీల్లో సాధించిన బంగారు పతకం, ప్రశంసాపత్రంతో జోసెఫ్

ఆత్మస్థైర్యంతో ముందడుగు



మక్తల్ (ఆంధ్రజ్యోతి) : ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే అంగవైకల్యం అడ్డురాదని పట్టణానికి చెందిన కట్ట శ్రీధర్ అన్నారు. పుట్టుకతోనే దివ్యాంగుడైన శ్రీధర్ చిన్నతనం నుంచి చదువుల్లో చురుగ్గా ఉండి డిగ్రీ పూర్తి చేశారు. 1995లో డీఎస్సీ (డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ)లో ఎంపికై నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలో ఆరోగ్య శాఖలో ఉద్యోగం సాధించాడు. 2005 ఆయనకు మక్తల్‌కు బదిలీ అయ్యింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ గ్రేడ్-2గా విధులు నిర్వర్తిస్తున్నారు. కుమారుడు, కుమార్తెలను ఉన్నత చదువులు చదివించారు. తన జీవిత గమనంలో భాగస్వామి వినీత అన్ని విధాలా చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. పెద్ద కుమారుడు శ్రీకర్‌తేజ ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. ఒక కుమార్తె ఎంఎస్ (న్యూట్రిషన్), మరో కుమార్తె శ్రీలేఖ బీటెక్ పూర్తి చేసింది. దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దని, వారికి అండగా నిలిస్తే అద్భుతాలు సృష్టించగలరనీ ఆయన చెప్తున్నారు.

చికెన్ సెంటర్‌తో ఉపాధి



కొల్లాపూర్ (ఆంధ్రజ్యోతి) : పుట్టుకతోనే వైకల్యం. అందరిలా నడవలేడు.. పరుగెత్తలేడు.. అయినా నిరాశపడకుండా చికెన్‌సెంటర్ నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన బండి ఆశన్న (45)కు పుట్టుకతోనే ఒక కాలు సరిగా లేదు. అలాగే కష్టపడుతూ గ్రామంలోనే 10వ తరగతి వరకు చదువుకున్నాడు. 2000 నుంచి 2006 సంవత్సరం వరకు గ్రామంలోనే ఎస్టీడీ బూత్ నిర్వహించాడు.

సెల్‌ఫోన్ అందరికీ అందుబాటులోకి రావడంతో ఎస్టీడీ బూత్ మూతపడింది. అయినా ఆందోళన చెందకుండా గ్రామంలోనే చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నాడు. పిల్లలను చదివించుకుంటున్నాడు. ఆశన్నకు భార్య శ్రావణి, ఇద్దరు కుమారులు అభిలాష్, సిద్ధార్థ్ ఉన్నారు. అభిలాష్ హైదరాబాద్‌లో పాలిటెక్నిక్, సిద్ధార్థ్ గ్రామంలోనే తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

స్టేట్ హోంకు బాలుడి తరలింపు

తాడూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్ల చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన బాలుడిని సోమవారం స్టేట్‌హోమ్‌కు తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూరు మండలంలోని ఓ గ్రామంలో ఐదేళ్ల బాలికపై బాలుడు అసభ్యకరంగా ప్రవర్తించాడు. సంఘటనపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడైన బాలుడిని సోమవారం జూనియర్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయాధికారి ఆదేశం మేరకు స్టేట్ హోంకు తరలించినట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు.

ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి)

రుణాలు వంద శాతం జమ చేశారు. కానీ మహబూబ్‌నగర్ జిల్లా నుంచి దరఖాస్తు చేసుకున్న 196 మందికి రుణాలు ఇవ్వలేదు. అప్పట్లో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు ఈ రుణాలు అందించలేక పోయారు. మంజూరైన రుణాలు మైనారిటీ సంక్షేమ శాఖలోనే ఉండిపోయాయి. దాంతో దర ఖాస్తుదారులు రోజూ మైనారిటీ సంక్షేమ కార్యా లయం చుట్టూ తిరిగి వెళ్తున్నారు. అధికారులు రేపు మాపు వస్తాయని చెప్పి పంపిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాకు

838 యూనిట్లు మంజూరు

ఉమ్మడి జిల్లాలో మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.లక్ష చొప్పున బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా రుణాలు ఇచ్చేందుకు 2022-23లో అప్పటి ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాకు 838 యూనిట్లకు గాను రూ.8.38 కోట్లు కేటా యించింది. మహబూబ్‌నగర్ జిల్లాకు 402 యూనిట్లు మంజూరు కాగా, వాటిలో 206 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఎన్నికల కంటే ముందే రుణాలు వేశారు. మిగతా 196 మంది లబ్ధిదారులకు రుణాలు వేసే సమయానికి అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. దాంతో అవి పెండింగ్ పడ్డాయి. ఆ రుణాల కోసం లబ్ధిదా రులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

వంద శాతం మంజూరు

మహబూబ్‌నగర్ మినహా మిగతా నాలుగు జిల్లాలకు వంద శాతం రుణాలను మంజూరు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు 116 యూనిట్లు మంజూరు కాగా, రూ.1.16 కోట్లు విడుదల చేశారు. ఎన్నికల కంటే ముందుగానే దరఖా స్తులు స్వీకరించి, అర్హులను ఎంపిక చేసి రుణా లను గ్రౌండింగ్ చేశారు. వనపర్తి జిల్లాకు 100, జోగులాంబ గద్వాల 114, నారాయణపేట జిల్లాకు 106 యూనిట్లు కేటాయించగా, అధికా రులు వంద శాతం గ్రౌండింగ్ చేశారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

జిల్లాలో 196 రుణాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికలయ్యాక ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతో ఇవ్వలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, రుణ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో వేసేలా చూస్తాం.

\- శంకరాచారి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి, మహబూబ్‌నగర్

విద్యార్థిని అదృశ్యంపై కేజీబీవీలో విచారణ


విద్యార్థులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో రాజశేఖర్‌రావు

పెంట్లవెల్లి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఆదివారం అదృశ్యమైంది. ఈ విషయంపై పాఠశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. సంఘటనపై ఇన్‌చార్జి డీఈవో రాజశేఖర్‌రావు సోమవారం కస్తూర్బా పాఠశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. త్వరగా దర్యాప్తు చేయాలని ఎస్ఐ రామన్‌గౌడ్‌కు సూచించారు. డీఈవో వెంట డీసీడీవో శోభారాణి తదితరులు ఉన్నారు.

వ్యక్తికి జైలు శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టు బడిన నక్క రాములుకు రెండు రోజుల జైలు శిక్ష, రెండువేల రూపాయల జరిమానా విధి స్తూ నాగర్‌కర్నూల్ జిల్లా సెకండ్ క్లాస్ న్యా యాధికారి కే.రాములు తీర్పు ఇచ్చారు. గత నెలలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో ఆయన దొరికినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు విద్యార్థిని ఎంపిక

పెద్దమందడి, డిసెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న జి.హారిక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర క్రీడా మైదానంలో సోమవారం నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఆమె పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల ఏడు నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో హారిక పాల్గొననున్నదన్నారు. విద్యార్థిని హారికను ఉపాధ్యాయులు డాక్టర్ షహనాజ్, విద్య, గౌతమి, పీడీ మహేష్ అభినందించారు.


విద్యార్థిని హారికతో కళాశాల డీన్ సైదయ్య, అధ్యాపకులు షహనాజ్, ఫిజికల్ డైరెక్టర్ మహేశ్

రాజకీయాల నుంచి తప్పుకోండి

» ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మండిపడ్డ టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి) : మీరు చేయాల్సింది గురుకుల బాట కాదని, రాజకీయాల నుంచే తప్పుకోవాలని టీపీసీసీ అధి కార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయ కుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మండిపడ్డారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐపీఎస్ అధికారిగా, పదిన్నరేళ్ళు గురుకుల సెక్రెటరీగా కొనసాగిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గురించి పూర్తిగా తెలుసునన్నారు. మీ హయాం లో నిబంధనలను పక్కనపెట్టి, ప్రభుత్వాన్ని లోబరుచుకుని మీ చుట్టూ తిరిగే అనుయా యులకు కాంట్రాక్టులు అప్పగించారని విమర్శిం చారు. మీ హయాంలో విద్యార్థులు భోజనం కోసం ప్లేట్లు పట్టుకుని ఎన్నోసార్లు ధర్నా చేశారని గుర్తు చేశారు. ఆనాడు విద్యార్థులు, విద్యార్థి నాయకులపై కేసులు పెట్టించడం మరిచి పోయారా అని గుర్తు చేశారు. రేవంత్ వచ్చాక కాస్మోటిక్ ఛార్జీలు పెంచారని చెప్పారు. మీరు నిజాయతీగల పోలీస్ అధికారిగా పనిచేశారే, తప్పా నిజాయతీ గల గురుకుల కార్యదర్శిగా పని చేయలేయలేక పోయారని ఆరోపించారు. మందీ మార్బాలాలను వేసుకుని గురుకుల పాఠశాలలకు ఎలా వెళతారని ప్రశ్నించారు. మీరు బాధ్యతల్లో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు లోనికి రావొద్దని పాఠశాల గేట్ల వద్దనే ఆపిన సంగతి మరిచిపోయారా? అన్నారు. మీకు నిబంధనలు వర్తించవా అని నిలదీశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని సూచించారు. ప్రభుత్వంపై సద్విమర్శచేయాలే కానీ, ఏదిపడితే అది మాట్లాడొద్దన్నారు. సమావేశంలో నాయకులు సీజే బెనహర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, చిత్రంలో నాయకులు బెనహర్, లక్ష్మణ్

న్యూస్ బాక్స్

జోరుగా ధాన్యం విక్రయాలు

దేవరకద్ర, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం ధాన్యం పోటెత్తింది. ఆర్ఎన్ఆర్ 344 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.2,659, కనిష్ఠంగా రూ.2,070 పలికింది. శ్రీ రామగోల్డ్ 15 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2,936, కనిష్ఠంగా రూ.2,935 పలికిందని మార్కెట్ అధికారి జయశ్రీ తెలిపారు.

దరఖాస్తుల పరిష్కారానికి కృషి

దేవరకద్ర, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో బాల్‌రాం, వైద్యాధికారి శరత్‌చంద్ర, ఏవో రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అటెండర్ కుటుంబానికి జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. జడ్చర్ల మునిసిపాలిటీలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న కావలి కృష్ణయ్య ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దహన సంస్కారాల కోసం రూ.20 వేలు సోమవారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రి మార్చురీ వద్ద కుటుంబ సభ్యులకు అందజేశారు. కౌన్సిలర్ సతీష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాట్లకు తావివ్వొద్దు

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఎంపిక చేయబడిన 26 పాఠశాలలో బుధవారం నిర్వహించే ఎన్ఏఎస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఎంఈవో మంజులాదేవి సూచించారు. జడ్చర్ల మండల వనరుల కేంద్రంలో సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపిక చేయబడిన 26 పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిదవ తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక చేయబడిన పాఠశాలలకు పరీక్ష రోజు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు చేరుకుంటారని, పరీక్షకు ఏర్పాట్లు చేయాలన్నారు.

'బదిలీపై వెళ్లిన శైలజ మేడమే కావాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన శైలజ మేడమే తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేయా లని మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలోని ఎదిర (గ్రామం) 4వ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు. ఎదిర, ఎనుగొండ, అప్పన్నపల్లి, దివిటిపల్లి, అంబటిపల్లి, సిద్దాయపల్లి, శేక్‌పల్లి గ్రామాల ప్రజలు ఇక్కడికే వస్తారన్నారు. ఇప్పుడున్న డాక్టర్ ఎవరో మాకు తెలవదని, ఇప్పటి వరకు ఆయన మొఖం కూడా చూడలేదని, బదిలీపై వచ్చిన స్టాఫ్ నర్స్‌పై ఎలాంటి ఆరోపణలు చేయకుండానే మాకొద్దని తిరస్కరించారు.

నేడు హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన

మహబూబ్‌నగర్ న్యూటౌన్ డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, స్వాముల అరెస్ట్‌లను నిరసిస్తూ మంగళవారం హిందూ ఐక్య వేదిక, విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఐక్య వేదిక కన్వీనర్ సీమ నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ టీటీడీ కల్యాణ మండపం నుంచి ప్రారంభమై న్యూటౌన్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, అశోక్ టాకీస్ చౌరస్తా మీదుగా గడియారం చౌరస్తాకు చేరుకుంటుందని వివరించారు.

బాలానగర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా అశ్విని

బాలానగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : బాలానగర్ ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ నాయకురాలు అశ్విని రాజేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అధికారిని బాలమణి చైర్‌పర్సన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నాయకుడు ఖానాపూర్ శేఖర్‌గౌడ్ వైస్ చైర్మన్‌గా, డైరెక్టర్లుగా సత్యనారాయణరెడ్డి, ఎర్ర యాదయ్య, రమేష్‌యాదవ్, కేశంపేట నాగిరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, ఈదిగానిపల్లి పంచాక్షరి, భాస్కర్‌గౌడ్, సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

పాలమూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాసు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ (ఎస్సీ వర్గీకరణ కోసం) చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అఖ్తర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో మాదిగలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరణ చేసి సమన్యాయం చేయాలన్నారు. కమిషన్ చైర్మన్‌ను కలిసిన వారిలో పి.కృపాకర్, ప్రొ.ముత్తయ్య, పి.నర్సింగ్‌రావు, రాందాసు, సింగిరెడ్డి పరమేశ్వర్, ఆర్.అశోక్, అమరచింత విజయ్, తిరుమలయ్య, కె.మహేందర్ పాల్గొన్నారు.

మెనూ తప్పక పాటించాలి

మూసాపేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెనూ పాటించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం స్టాకు, వంట సామగ్రి, కూరగాయాల నాణ్యతపై పర్యవేక్షించారు. తహసీల్దార్ రాజు, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో అనురాధ, గిర్దావర్ రవికుమార్ ఉన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండొద్దు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో తీసుకుంటున్న ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో నర్సింహులుతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణి, జిల్లా స్థాయి ప్రజావాణి నుంచి వివిధ శాఖలకు అందిన ఫిర్యాదుల పెండింగ్ జాబితాను శాఖల వారిగా చదివి వినిపించారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

ఆర్డర్ కాపీలను సిద్ధం చేయాలి

జిల్లాకు ఎంపికైన గ్రూప్-4 అభ్యర్థుల ఆర్డర్ కాపీలను సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆయా శాఖల అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆయన పలు అంశాలను సమీక్షించారు. ఇటీవల జరిగిన గ్రూప్-4 అభ్యర్థుల ఎంపికల్లో మహబూబ్‌నగర్ జిల్లాకు అంటే ఆయా శాఖలకు ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి జాయినింగ్ ఉత్తర్వులను (ఆర్డర్‌లను) సిద్ధం చేయాలన్నారు. ఈనెల 4న పెద్దపల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లాల వారిగా కేటాయించ బడిన గ్రూప్-4 అభ్యర్థులకు ఉత్తర్వులను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 4న ఉదయం ఆరు గంటలకు పెద్దపల్లికి బయలు దేరాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని అభ్యర్థులందరికీ ఫోన్ చేసి ఆ రోజు ఉదయం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానానికి చేరుకోవాలని సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను ఉద్దేశించి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ 94 శాతం పూర్తయ్యిందని తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రీడలు ఈనెల 7 నుంచి జనవరి రెండు వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తున్నందున ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వహిస్తున్న క్రీడల్లో విజేతలు మాత్రమే రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీలకు మౌలిక వసతుల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, గత పెండింగ్, నూతన పనులను సంబంధిత ఇంజనీర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం కోసం కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులందరికీ షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో విద్యార్థుల బాధలను గమనించి షూస్ ఇస్తున్నానని వివరించారు. రూ.70 కోట్లు నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయిస్తానన్నారు. పాఠశాల సమయం అయిపోయిన తరువాత విద్యార్థుల కోసం ప్రధాన కూడలి వద్ద ఒక కానిస్టేబుల్‌ను పెట్టాలని ఆదేశించారు. రోడ్డు పనులు పూర్తి అయిన తరువాత ఆర్టీసీ బస్సులను వేయిస్తానని హామీ ఇచ్చారు. రాజాపూర్ మండలానికి ఇంటర్ కళాశాల మంజూరైందన్నారు. బాలికల ఉన్నత పాఠశాలకు విద్యార్థుల కోరిక మేరకు గ్రౌండ్ లెవల్, కంపౌండ్ వాల్ మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.

ట్రాన్స్‌జెండర్ క్లీనిక్ ప్రారంభం



క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ట్రాన్స్‌జెండర్ క్లీనిక్‌ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ క్లీనిక్‌లను ఒకే రోజు ప్రారంభించగా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ఈ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారం ప్రతీ వారం ఈ క్లీనిక్‌లను నిర్వహించాలని, ట్రాన్స్‌జెండర్ రోగులకు అన్ని రకాల వైద్యసేవలను అందించాలన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కృష్ణ, డీడబ్ల్యూవో జరినాబేగం పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులు ఆదర్శంగా నిలవాలి



పడిపూజలో పాల్గొన్న చైర్మన్, అయ్యప్ప స్వాములు

మహబూబ్‌నగర్ న్యూటౌన్ డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు సమాజంలో ఆదర్శంగా నిలవాలని మహబూబ్‌నగర్ మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని పద్మావతి కాలనీలో గల అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయ్యప్పలు స్వామివారికి 18 మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భిక్ష కార్యక్రమంలో చైర్మన్ స్వాములకు అన్న, ప్రాసాదాలు అందించారు. రఘుపతి శర్మ, హిందూ ఐక్య వేదిక చైర్మన్ సీమ నరేందర్, కుమార్‌గౌడ్, కమాల్‌కాంత్ పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

మూసాపేట : అయ్యప్ప నామస్మరణతో మూసాపేట మార్మోగింది. మండలకేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రంలో పంచవతి మహబూబ్‌నగర్ వారి ఆర్థిక సౌజన్యంతో మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం, నైవేద్యం, మంగళహారతి సాయంత్రం మహా పడి పూజ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు నల్ల తిరుపతయ్యగౌడ్, మాజీ సర్పంచులు భాస్కర్ చందర్ గౌడ్, సాయిరెడ్డి, పంచవతి విద్యాలయ కరస్పాండెంట్ అనితారెడ్డి, గురుస్వాములు శ్రీనివాసులు, ప్రభాకర్, విశ్వేశ్వర్, రాములు, పటేల్ నర్సింహారెడ్డి, రాఘవేందర్‌గౌడ్, తిరుపతి, నరహరి, చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు.. 66 మోసాలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఆరు గ్యారెంటీలు.. 66 మోసాలు అన్న చందంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. జడ్చర్లలోని అంబేడ్కర్ కళా భవన్‌లో సోమవారం కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసేందుకు కాంగ్రెస్ వైఫల్యాల చార్జిషీట్‌ను బీజేపీ నాయకులు విడుదల చేసి, మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని మోసం చేసాడని ఆరోపించారు. రైతుబంధుతో ఎకరాకు రూ.15 వేలు, మహలక్ష్మీ పథకంతో ప్రతీ మహిళకు నెలకు రూ.2,500, నూతన రేషన్‌కార్డులు జారీ, పెన్షన్‌ను రూ.నాలుగు వేలకు పెంచుతామని, నిరుద్యోగులకు రూ.మూడు వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, తెలంగాణ అమరవీరులకు 250 గజాల ప్లాటు, పంటబీమా పథకం వంటి అమలుకు నోచుకోని హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. విద్యారంగానికి ఆరు నుంచి 15 శాతానికి నిధులు పెంచుతామని వాగ్దానం చేసి, నేటికీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని విమర్శించారు ప్రభుత్వం మెడలు వంచేదిశగా డిసెంబరు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలాత్రిపురసుందరి, జనార్దన్‌రెడ్డి, ఎంటీ బాలకృష్ణ, బాలవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, సాహితిరెడ్డి, మధుగౌడ్, తిరుపతి, రమేశ్‌జీ, శ్రీకాంత్ ఉన్నారు.

ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలి



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎయిడ్స్‌పై విస్తృతంగా ప్రచారం జరగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎయిడ్స్ మహమ్మారి చాపకింద నీరులా వ్యాపిస్తోందని, దీన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎయిడ్స్ దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణ, ఎయిడ్స్ నియంత్రణ జిల్లా అధికారి మల్లికార్జున్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శశికాంత్ పాల్గొన్నారు.

● హన్వాడ : మండల కేంద్రమైన హన్వాడలో సోమవారం ఒఎమ్ఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మండల కోఆర్డినేటర్ రాములు ఎయిడ్స్ సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జంబులయ్య, నాయకులు రాజు, అంజమ్మ, వెంకటేష్, పద్మ పాల్గొన్నారు.

నిరుపేదల శ్రేయస్సే లక్ష్యం

గండీడ్ , డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు ఆశిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జిన్నారం, జిన్నారం తండాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఖాజప్ప, శ్రీను, విజయ్‌కుమార్, రవి నాయక్, లోకేష్, తిమ్మారెడ్డి, కృష్ణయ్య, సోమ్లా నాయక్, గంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వానికి అపూర్వ స్పందన



టీడీపీ సభ్యత్వం అందజేస్తున్న పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన వస్తోందని పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. సోమవారం పట్టణంలోని 12,13,26,27,47,49 వార్డుల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ చొరవతో రూ.100 సభ్యత్వం చేసిన వారికి గతంలో రూ.రెండు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గతంలో సభ్యత్వం చేసిన 510 మంది ప్రమాదవశాత్తు మరణించగా రూ.10 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. విద్య, వైద్యం ఇతర కష్టాల్లో ఉన్న వారికి రూ.8.60 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. టీడీపీ నాయకుల పిల్లలు తల్లి లేదా తండ్రి లేని వారిని ఎన్టీఆర్ స్కూల్‌లో సుమారు 600 మంది ఉచితంగా విద్య నేర్పిడం జరుగుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి నేడు రూ.ఐదు లక్షల సౌకర్యం కల్పించడం జరిగిందని, సభ్యత్వం చేసిన వారు సహజ మరణానికి మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

ఆలయాల్లో అఖండ భజన

హన్వాడ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం ముగింపు కావడంతో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు అఖండ భజన చేశారు. అనంతరం స్వామి వారిని ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

వైభవంగా అంజన్న జల్ది ఉత్సవం

కోయిలకొండ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శేరివెంకటాపూర్‌లో కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆంజనేయస్వామి జల్దిబిందె ఉత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దవాగులో జల్దిబిందెకు పూజలు చేసి, ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా ఫల పంచామృత అభిషేకం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, శ్రీరామకొండ చైర్మన్ ఎస్.రవీందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణయ్య, భీంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు

మిడ్జిల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యూపీ రాజు ఆధ్వర్యంలో పోలీస్, ఫారెస్ట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో కలిసి ఇసుక టాస్క్‌ఫోర్స్ టీం సమావేశాన్ని నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణాను నిషేధించేందుకు ప్రతీ నిత్యం రాత్రి వేళ ఈ టీం పనిచేస్తుందన్నారు. ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు, ఎంపీవో జగదీశ్వర్, ఇరిగేషన్ ఏఈ అయ్యప్ప, ఫారెస్ట్ బీట్ అధికారి రాజేందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘు, ఆర్ఐ అంబిక పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

భూత్పూర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక సమాశం ఏర్పాటు చేయగా, జిల్లా అధ్యక్షుడు అజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చెన్నోలి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొప్పుల ఖాదరయ్య, ఉపాధ్యక్షుడిగా గోపాల్‌నాయక్, విజయలక్ష్మి, కోశాధికారిగా జెట్టి నరసింహ, కార్యదర్శులుగా పుష్పలత, చంద్రశేఖర్, ఇందిర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అజయ్ నూతనంగా ఎన్నికైన వారికి సంఘం యొక్క విధివిధానాలు వివరించారు.

పాత విధానాన్ని అమలు చేయాలి

హన్వాడ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత రోస్టర్, రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు కొనసాగించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కిష్త్యానాయక్, ఎంపీడీవో యశోదమ్మకు వివిధ సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ చేసిన రిజర్వేషన్లతో బీసీ, ఎస్సీ కులాల వారు నష్టపోతారని ఆ విధానం వద్దని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన విధానాన్నే కొనసాగించాలని కోరారు. సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముందే దీనిపై ఆలోచించాలని, ఎన్నికల కమిషన్‌ను కోరారు. బుద్ధ ఆరామ నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బాలకిష్టయ్య, మల్టీ వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న, మాజీ సర్పంచులు, సంఘాల నాయకులు శ్రీనువాసులు, భీమయ్య, గంగపూరి, కిష్టయ్య, రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్న లక్ష్యాలు సాధించాలని లక్ష్య సాధనలో పాల్గొన్న వారంతా విజేతలేనని డీఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమగ్రశిక్ష సమావేశ మందిరంలో ప్రజాపాలన విజయోత్సవాలపై జిల్లా స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా సృజనాత్మకత, నైపుణ్యాలు పెరుగుతుందన్నారు. సీఎంవో బైకాని బాలుయాదవ్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో రన్నర్‌గా జిల్లా జట్టు



రన్నర్‌గా నిలిచిన జిల్లా జట్టును అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ జూనియర్ బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచింది. గత నెల 29వ తేదీ నుంచి ఈ నెల 1వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలో జరిగిన అంతర్‌జిల్లాల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల ఫైనల్స్‌లో ఆదిలాబాద్ జిల్లా జట్టుతో తలపడి రన్నర్‌గా నిలిచి, సిల్వర్ మెడల్ సాధించిందని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తకియొద్దీన్, శంకర్‌నాయక్ తెలిపారు. సోమవారం జడ్చర్లలో జిల్లా జట్టును అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీఈటీ, పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు దూమర్ల నిరంజన్, జగన్‌మోహన్‌గౌడ్, వడెన్న, కోచ్ రోజా, మేనేజర్ పావని పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

జడ్చర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అంతరిక్ష అంశంలో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. జడ్చర్ల పట్టణంలోని శ్రీచైతన్య పాఠశా లలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘు బాబు, పాఠశాల డీన్ విజయవర్ధన్‌రెడ్డి, సీ బ్యాచ్ ఇన్‌చార్జి స్రవంతి, నాసా ఇన్‌చార్జి భాగ్యలక్ష్మి విద్యార్థులకు నాసా కిట్స్‌ను అందచేశారు.

న్యాయం చేసేంత వరకు పోరాడుతాం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మిడ్జిల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సర్వే నెంబరు 207, 217, 218, 219, 220, 221, 222, 223, 225, 245లో గల 37 ఎకరాల 29 గుంటలలో ఏర్పాటు చేసిన రెయింబో వెంచర్ బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి అన్నారు. సోమవారం తహసీల్దార్ చాంబర్‌లో తమకు న్యాయం చేయాలని బైఠాయించిన వెంచర్‌లో ప్లాట్లను విక్రయించిన బాధితులకు మద్దతు తెలిపారు. ధరణిలో వ్యవసాయ భూమిగా ఉందన్న సాకుతో ఇతరుల పేర్ల మీదకు మార్పిడి చేసి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ప్లాట్లు చేసి మళ్లీ ఇతరులకు భూమి అమ్మిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నరేష్‌నాయక్, మండల అధ్యక్షుడు నరేందర్, నాయకులు రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఉపకార వేతనం పొందేందుకు అర్హులైన మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి శంకరచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 01-08-2024 నుంచి 31-12-2024 వరకు విదేశీ విద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన ఉన్న వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీలోగా సంబంధిత ధ్రువపత్రాలతో వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు తరువాత హర్డ్ కాపీలను 20-01-2025 లోగా కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.